రాగం : మోహన
తాళం : తిశ్రగతి

రచన : శ్రీ ఏడిద కామేశ్వరరావు గారు
సంగీతం :
గానం : కుమారి శ్రీరంగం గోపాలరత్నం గారు

# 186. ఒక పిలుపులో పిలిచితే

ప॥ ఒక పిలుపులో పిలిచితే పలుకుతావట

నా పలుకులో కులుకుతావట

ఆపదమొక్కులస్వామీ నీ సన్నిధె నా పెన్నిధి॥ ॥ఒక॥

చ॥1 కొండంత దేవుడవని కొండంత ఆశతో నీ

కొండచేర వచ్చితిని అండచేర్చి కాపాడరా॥ ॥ఒక॥

చ॥2 అభయహస్త మున్నదట అభయమూర్తి నీవెయట

అభయదానమిచ్చి నాకు భవతరణపథమ్ము చూపు॥ ॥ఒక॥

చ॥3 వడ్డికాసువాడవట వడ్డీవడ్డీ గుంజుదువట

అసలులేనివారమయ్య వెతలుబాపి కావవయ్య॥ ॥ఒక॥